# Bhimalapuram.co.in
# లైనక్స్‌లోని వసతులు (linux tools)

ఆంగ్లము తెలుగు

## 1 లైనక్స్‌లోని వసతులు (linux tools)

చాల పెద్ద, క్లిష్టమైన కార్యక్రమములను ఒక ఆదేశముతో లేక ఒక దశలో చేసుకొనగల వసలతులు లైనక్స్‌లో ఉన్నవి. ఆదేశములు చేర్పులు/కూర్పులు కలిగి ఉండుటచే ప్రత్యేక/విశేష పరిస్థితులకు సరిపోగల సామర్థ్యమున్నవి.

1.Sort (క్రమబద్ధీకరించుట):సుదీర్ఘమైన పట్టికలు - ఎంత పొడవైనను/ఎంత పరిమాణముగలవైనను - సంఖ్యలవారిగ(1-9) లేక అక్షముల అదారముగ (అ-హ) (a-z)వేరుపరచ వచ్చును/క్రమబద్ధముచేయ వచ్చును/ క్రోడీకరంపవచ్చును. పంక్తులలో ఒకటి కంటే ఎక్కువ భాగము(fields)లున్నను వివిద ప్రమాణముల(criteria/basis) ప్రకారము వేరుచేసుకొన గలము.

2.ఇమేజ్‌మాజిక్ (ImageMagick): చిత్రములను వాడుటకు, చిత్రములతో తగిన విదముగ వ్యవహరించుటకు ఇమేజ్ మాజిక్ అను ఒక గొప్ప పరికరము గలదు. చిత్రముల రూపములను సవరించుటకు, పరిమాణమును కావసినంతగ తగ్గించుకొనుటకు, పెంచుకొనుటకు, ఒక స్థావరమునుండి/ఒక system నుండి కావలసినట్టుగ తరలించుటకు వివిదమైన అదేశములు, వసతులు ఉన్నవి. మూల చిత్రములలో ఎటువంటి మార్పులు/చేర్పులు చేయకుండ - లేక వాటికి బదులుగ ఇతర రూపములలో (in different formats, shapes)సృష్టింప వచ్చును. ఇమేజ్‌మాజిక్ ప్రతి లైనక్స్‌లో అమర్చబడి ఉంటుంది. అట్లు లేనిచో wwwDOTimagemagickDOTorg అను స్థావరమునుండి దిగుమతి చేసుకొనవచ్చును. సుదీర్ఘమైన టిప్పణులు వీరి స్థావరములో/అంతర్జాలములో/లైనక్స్ విధానములో దొరకును. ఇబ్బందులను వెల్లడించినచో అంతర్జాలమున శ్రేయోభిలషుల బృందములు ( groups of linux enthusiasts/volunteers) కావలసిన పరిష్కార మార్గములు చూపించుటకు ఎల్లప్పుడు సిద్ధముగ ఉన్నవి. convert, append, mogrify అనబడు ప్రధాన ఆదేశముల పూర్తి వివరములను చూడగలరు.

3.జింప్ (Gimp): చిత్రములకై ప్రత్యేకముగ సృష్టింపబడినది. ఆకారములో (పెద్దగ చేయుట/ చిన్నగచేయుట)మార్పు, రూపములో మార్పులు, రూపములో నాణ్యత తగ్గకుండ పరిమాణము తగ్గించుట, చిత్రములలో వచనములు సమకూర్చుట - అని అసంఖ్యాగమైన మార్పులు/ప్రక్రియలు/పనులు చేసుకొనవచ్చును. అన్ని లైనక్స్‌లలోను ఈ వసతి(software) అమర్చబడియుంటుంది. కావలసినచో wwwDOTgimpDOTorg అను వారి స్థావరమునుండి అత్యాధునిక రూపమును దిగుమతి చేసుకొనవచ్చును. దీనిని పోలిన మరొక సాధనము ఆక్యులర్(okular).

4.జీఎడిట్ లేక నానో (Gedit or nano): gedit అను ఆదేశముతో జీఎడిటర్ తెరపై తెరుచుకొనును. వ్యాసము/పత్రములను అతికించి, కావలసిన చేర్పులు మార్పులు చేసుకొని బదిలపరచుకొనవచ్చును. యూటీఎఫ్8 - అంటే భారతీయ భాషలను చూపగలదు. నానో ఎడిటర్ చాలసులువైన పరికరము- కాని ఆంగ్లేతర లిపులను సరియైన రూపమున చూపు సామర్థ్యము (మా అనుభవములో- మాకు తెలిసినంతవఱకు) లేదు.

5.అపాచీ అనబడూ హెచ్‌టీటీపీ (Apache Web Server): అపాచీ అని తరచుగ పిలవబడు హెచ్‌టీటీపి సెర్‌వర్ లైనక్స్‌లో తరచుగ అమర్చబడియుంటుంది. ఆట్లు లేనిచో వారి స్థావరము (wwwDOThttpdDOTapacheDOTorg) నుండి దిగుమతిచేసుకొని అమర్చుకొనగలరు. భిన్నమైన లైనక్స్‌రూపములలో వ్యహారమున చిన్న చిన్న తేడాలున్నను, ముఖ్యమైన సిద్ధాంతములు/వ్యవహారశైలి -ఒకటే. దీనితో అంతర్‌జాలమ్ము వెబ్‌సైట్ సృష్టించుకొనవచ్చును. వెబ్‌సైట్ లేకపోయినను, అంతర్‌జాలమునకైన వ్యాసములు/దస్త్రములు/ఇతర విషయమునలు సామర్థ్యము/ లోపములను పరిక్షించి, సవరించుకొనవచ్చును. మఱి కొన్ని web servers - ప్రత్యేక పరిస్తుతులకొఱకు సరిపోగలవి - ఉన్నవి, అంతర్జాలమున చుచి - అవసరమునకు తగినట్టు అమర్చుకొనవచ్చును.

6.బదిలపరచుట/పునరుద్ధరించుట (Back up/recovery):వ్యవస్థ(SYSTEM)న గల పత్రములు/దస్త్రములు/ఇతర విషయములను ఎప్పుటిపక్కుడు బదిలపరచుకొనుటకు ఉచితముగ లభించి వసతులు గలవు. అమాన్‌డా, ఆర్‌సింక్, బాక్‌అప్‌పీసీ, క్లోన్‌జిల్ల వంటి వసతు(utilities)లను వాడి ఎప్పుటిపక్కుడు వ్యవస్థలలోని దస్త్రములు/ఇతర విషయములను బదిలపరచుకొనవచ్చును. ఏమైన విపత్తు/ఆటంకము కలినప్పుడు, అన్ని దస్త్రములను/విషయములను పునరుద్ధరించి, సంస్థను యథావిధిగ నడుపుకొనవచ్చును.

7. గణాంకములు (Data bases):గణాంకములకు సంబంధించిన పనులకు ఉన్నతమైన పరికరములు/వసతులు గలవు. మైఎస్‌క్యూఎల్ లేక మరియాడీబీ ఎంత పెద్దైన- ఎంతక్లిష్టమైన పనులనైనను సునాయాసముగ నిర్వహింపగలవు.

8.క్లుప్తపరచుట (Compression tools)దస్త్రములు/వ్యాసములను చలనచిత్రములను క్లుప్తపరచుతకు జీజిప్, ఎక్స్‌జెడ్, వంటి పరికరములను వాడుకొనవచ్చును. చాల పెద్ద దస్త్రములను క్లుప్తపరచుటకు ఆర్‌జిప్, ఎల్‌అర్‌జిప్ వంటి వసతులు గలవు.ధ్వని, దృశ్యములకై ఆగ్గ్, ఫ్లాక్, జింప్, ఆక్యులర్, వంతి వసతులు గలవు. గోస్ట్ స్క్రిప్ట్( ghostscript or gs)తో పీడీఎఫ్లను (చిత్రములు గలవైనను- సాదారణములవైనను) క్లుప్త పఱచుకొనవచ్చును.

9.ధ్వని/దృశ్యములకైన పరికరములు (Audio/Video utilities): ధ్వని,దృశ్యములను నమోదు(record)చేసుకొనుటకు, బదిలపరచుటకు, వినిపించుటకు, వీక్షించుటకు విశిష్టమైన పరికరములు గలవు. ఇవీ ఉచితముగను, కావలసిన మార్గదర్శక టిప్పణులతో, అడాసిటి (వారి స్థావరము wwwDOTaudacityteamDOTorg నుండి) , Rosegarden (వారి స్థావరము wwwDOTtwocowsDOTcom నుండి), and Ardour (వారి స్థావరము wwwDOTardourDOTorgనుండి ) దిగుమతి చేయబడి తరచుగ వాడబడు వసతులు. ఈ వసతులు wwwDOTsourceforgeDOTnet, www-DOTlinuxDOTsoftpediaDOTcom లనుండి కూడ దిగుమతి చేసుకొనవచ్చును. Byzanz (wwwDOTlinuxDOTdieDOTnet నుండి), kazam (wwwDOTpkgsDOTorg నుండి),Blender (wwwDOTblenderDOTorg నుండి) దిగుమతి చేసుకొనవచ్చును. వీఎల్సీ, ఎక్స్‌ఎంఎంఎస్ గ్జైన్

తరచుగ వాడబడు విశిష్టమైన దృక్‌శ్రవణా పరికరములు. io gnu lainaks(స్థావరము wwwDOTgnuDOTorg), dyne:bolic (స్థావరముwww-DOTdyneDOTorg) వంటి ప్రత్యేకముగ శ్రవణ /చలనచిత్రములైన లైనక్స్‌లు గలవు. దీనిని ఉపయోగించి గాత్రముతో కూడిన/గాత్రములేని చలన చిత్రములను వాటి మూల పరిమాణమునుండి 1/3 వంతు నుండి 1/5వ వంటు వరకు తగ్గించగల ఎఫ్‌ఎఫ్‌ంపెగ్ (ffmpeg) అను వసతి గలదు. చిత్రబింబముల సంఖ్యలను/ఆకారములను, ధ్వని పరిమాణములను కావలసినట్లు మార్చుకొని చాల ఎక్కువగ క్లుప్తపరచవచ్చును.

10.విశేషమైన/విశిష్టమైన పరికరములు (Advanced facilities): పెద్ద సంస్థల రక్షణకై- వారి కార్యక్రమములు అంతరాయము లేకుండ నడుచుటకు, విపత్తులు/ఆపదల తరువాత ఆటంకములు లేక తిరిగి కార్యక్రమములు జరుగుటకు విశేషమైన పద్ధతు(software)లున్నవి. Raid-Reduntant Array of Independent Discs(అదనముగ మాధ్యములను నడుపుట), బింబము-ప్రతిబింబము(mirroring)వంటి అదనపు చర్యలు, కార్యాచరణమును విడి-విడిగ పంచుకొనుట(LoadSharing) వంటి విధానములు చేపట్టి, సంస్థలు అనర్గళముగు సాగునట్లు చేసుకొనవచ్చును.

ఈ విషిష్ట వనరులు ఉచితముగ - విస్తృతమైన టిప్పణులతో- నిశ్స్వార్థమైన సహాయముతో లభించుచున్నవి.

## 2 వెనక్కి

విభాగము ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు